# కొండ మీద ప్రసంగం యొక్క నిర్మాణ రూపం

## Structure of the Sermon on the Mount

### ఉపోద్ఘాతం

యూదులైన తన శ్రోతలకు యేసుక్రీస్తు ప్రసంగం చేసేందుకు వాడిన "ఆలోచనా సరళి"ని అనుసరించటానికి మన అభ్యాసంలో ప్రయత్నం జరుగుతుంది. ఇది యేసుక్రీస్తు చేసిన బోధలకు మత్తయి ఇచ్చిన నిర్మాణ రూపం అని కొంతమంది అనవచ్చు. యేసు వివిధ సమయాలలో బోధించిన బోధలను ఇప్పుడు మనం మత్తయి సువార్తలో చూస్తున్నట్లుగా అతడు వాటినన్నిటిని ఒకచోట పొందుపరిచాడని వారి అభిప్రాయం. అయితే కావచ్చు, మనం మాత్రం ఈ పాఠాల వరుసలో మత్తయి సువార్త ఐదవ అధ్యాయం నుండి ఏడవ అధ్యాయం వరకు ఉన్న నిర్మాణ రూపాన్ని (structure) అనుసరిద్దాం. కాబట్టి, యేసు ఉపయోగించిన వృద్ధి పొందే "ఆలోచనా సరళి"ని ఈ పాఠంలో మేము చూపించబోతున్నాం. ఇది ఒక సంక్షిప్త వర్ణన (outline) గా పిలువబడవచ్చు; అయినా, దానికంటే వివరంగా ఉంటుంది. మానవుని నిజ జీవితాన్ని గూర్చిన వర్తమానాన్ని యేసు ఏ ఆత్మలో అయితే ప్రకటించాడో, ఆ ఆత్మను అనుసరించటానికి ప్రయత్నం జరుగుతుంది.

మొదటిగా, బైబిలు గ్రంథంలో ఉన్న ప్రతి సాహిత్య భాగాన్ని గూర్చి ఖచ్చితంగా అడగాల్సిన ఒక ప్రశ్నకు మనం జవాబు చెప్పాలి. **ఈ సంభాషణ/ప్రసంగం దేనికి ఉద్దేశించబడింది?** మరొక మాటలో, యూదులైన తన శ్రోతలకు దేవుని రాజ్యాన్ని ఈ కోణంలో బోధించటానికి యేసు యొక్క ఉద్దేశం ఏమిటి? యేసు ఎల్లప్పుడూ దేవుని రాజ్యాన్ని బోధించాడు (మత్తయి 4:23). ఒక విధంగా, ఆయన బోధలన్నియు దేవుని రాజ్యాన్ని గూర్చిన ఒక వర్తమానమైయున్నవి. ఆయన వర్తమానం వ్యక్తిత్వ అభివృద్ధి కోసం తెలియజేయబడినప్పటికిని, విశ్వాస ప్రజలు దేవుని రాజ్యానికి సంబంధించినవారు గాను లేదా దేవుని రాజ్యానికి సరిపోయినవారు గాను ఎలా ఉంటారో అనే దానిని గూర్చి వర్తమానం తెలియజేయబడింది.

"మొదట ఆయన రాజ్యమును వెదకుడి" అని యేసు యూదా ప్రజలకు చెప్పినప్పుడు ఆ రాజ్యం, వారు తమ దర్శనంలో కలిగియున్న రాజ్యం కాదు. దేవుని రాజ్యం వచ్చునట్లుగా దేవునికి ప్రార్థించమని ఆయన వారికి చెప్పినప్పుడు, యూదులు చాలా మంది ఆ సమయంలో ఆలోచిస్తున్నట్లుగా ఆయన మనస్సులో పాత సంగతులు లేవు (లూకా 5:36-39).

దేవుని రాజ్యాన్ని గూర్చి యేసు శ్రోతలకు తెలుసు; అయిననూ, వారు భౌతిక దృష్టిని లేదా "ఈ లోక" దృష్టిని కలిగియున్నారు. యేసు బోధలను మూడు సంవత్సరాలకు పైగా విన్న అపొస్తలులు సహితం, యేసు పరిపాలించబోవు రాజ్యానికి సంబంధించి వక్రీకరింపబడిన (distorted) దృష్టినే కలిగియున్నారు (అపొ. కార్య. 1:6). దేవుడు తన రాజ్యంపై యేసును రాజుగా నియమించాడు (ఎఫెసీ. 5:5). దావీదు మరియు సొలొమోను దినాలను గూర్చి యూదులు చదివిన దానిని బట్టి వారు అటువంటి భౌతిక రాజ్యం కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు. ఒకవేళ మోషే ధర్మశాస్త్రం కాకపోయినా, మోషే ధర్మశాస్త్రం వంటి క్రమముగల ధర్మశాస్త్రం ఉంటుందని, దేవునికి వారు చేసే ఆరాధన యెరూషలేములో ఉంటుందని వారు తలంచారు. దేవునితో వారి భవిష్యత్తు సహవాసం కొరకైన వారి దృష్టి: "మెస్సీయా వచ్చినప్పుడు, ఆయన అన్నిటిని చక్కదిద్దును" (restore). వారిలో అనేక మందికి యూదా యుగములో మంచి కాలము ప్రారంభమవుతుంది అనుకొన్నారు. ఈ రీతిగా దేవుని రాజ్యాన్ని గూర్చి ఉన్న వారి దృష్టిని సరిచేయటానికి తన పరిచర్య కాలంలో యేసు ఎంతో శ్రమించాడు. యేసు -రాజుగా, యాజకునిగా మారిన తరువాత దేవుని ప్రజలు దేవుని రాజ్యంతో ఎలా సంబంధం కలిగియుంటారో తెలియజేయడానికి యేసు ఎంతో శ్రమపడి పరిచర్య చేసాడు. **ఈ విధమైన ఉద్దేశంతో కొండ మీద ఆయన చేసిన ప్రసంగం బోధించబడింది.**

అయితే, యేసు ప్రసంగం నేటి కాలానికి, పరిస్థితులకు కూడా నిత్యత్వమైన సంబంధం గలదై యున్నది. అది ఎప్పటికినీ వర్తిస్తుంది. ప్రజలందరికి, అన్ని స్థలాలలో మరియు అన్ని సమయాలలో సేవ చేయటం ఆయన ప్రసంగం యొక్క ఉద్దేశం. ప్రతిఫలంగా, చాలా సంవత్సరాల తర్వాత మత్తయి ఆయన బోధలను పొందు పరచడానికి యేసు యొక్క అభిప్రాయం ఏమై వుంది? అని మనం అడగాల్సిన అవసరం ఉంది. సంఘం కోసం ఈ ప్రసంగం ఎలాంటి ఉద్దేశాన్ని బయలు పరుస్తుంది? దేవుని రాజ్యమును గూర్చి సరైన ఆత్మీయ దర్శనాన్ని గల ప్రజలకు దీనిలో ఉన్న విలువ ఏమిటి?

మన తర్వాత ప్రశ్న ఖచ్చితంగా ఇలా ఉండాలి: **ఆయన ఉద్దేశాన్ని సంపూర్తి చేయటానికి ఆయన ఏం చెప్పాడు?** మనం ఈ పాఠాల వరుసలో ఈ ప్రశ్నకు జవాబును కనుగొంటాము. మన మనస్సులో నుంచుకోవాల్సిన రెండు ప్రశ్నలున్నాయి: యేసు తాను చేసిన ప్రసంగం పట్ల తనకున్న ఉద్దేశం ఏమిటి?, ఆయన తన ఉద్దేశాన్ని సంపూర్తి చేయటానికి ఏం చెప్పాడు?

### పాఠం

*"యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలె కాక అధికారము గలవానివలె వారికి బోధించెను."* *మత్తయి 7:28,29.*

**మత్తయి 5:3-10.** యేసుక్రీస్తు ఎనిమిది ఉద్రేక వైఖరులను తెలియజేస్తూ తన బోధలను ప్రారంభించాడు. వారికి కలిగే పరిస్థితులలో ఈ ఆరోగ్యకరమైన ఉద్రేకాలతో వారు స్పందిస్తే,

సంతృప్తిని పొందుతారు. ఈ ఎనిమిది ఉద్రేకాల నుండి ప్రేరేపించబడి వచ్చే ప్రవర్తన కలిగియుండు వ్యక్తి సంతోషకరమైన వ్యక్తి అని యేసు బోధించాడు. ఒక వ్యక్తి సంతోషాన్ని పరిస్థితులు నిశ్చయించవు. కాని వారి వైఖరులు మరియు వారి ప్రవర్తన వారికున్న అవకాశాలలో పరిస్థితిని నిశ్చయిస్తాయి.

ఈ మంచి ఉద్రేకాల చేత మరియు ఆయన బోధించిన ఇతర గుణ లక్షణాల చేత అధిగమించబడిన వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకున్న ప్రజలు, జీవితంలో వారెదుర్కొనే సవాళ్లను జయించే వారిగా ఉంటారని చెప్పటంతో యేసు తన బోధలను ముగించాడు (మత్తయి 7:24-27). ఈ సవాళ్ల నుండి వారు నేర్చుకొని వారి గుణంలో వాటికి సమానంగా మారతారు. శ్రమలలో వారు గనుక నిలిచినట్లయితే వారి అవసరతలను తీర్చుకోవడానికి వారు ఉపయోగించే ప్రవర్తన, ఈ ఆరోగ్యకర ఉద్రేకాల చేత తప్పక నియంత్రించబడాలి. ఈ ప్రసంగంలోని మిగిలిన యేసు బోధలు ఈ రెండు గొప్ప ప్రకటనల మధ్య సరిపడతాయి.

**ఈ క్రింద వున్న దేవుని క్రొత్తనిబంధనలోని జీవ నియమముల అన్వయింపును పరిశీలించండి:** క్రైస్తవులుగా మనం యేసు బోధించిన ఎనిమిది ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరులను మన అలవాట్లకు ఒక నియంత్రించే మార్గదర్శిగా ఉపయోగిస్తాం. మన శ్రమల యొక్క క్రమశిక్షణ చేత ఈ ఉద్రేకాలను మనం నేర్చుకుని స్వీకరించాము. మన జీవితాలలో సవాలును ఎదుర్కొని సంతృప్తిని పొందిన ప్రతీ సారి మనం మంచి గుణాన్ని వృద్ధి చేసుకుంటున్నాం. మన అవసరతల కొరకైన సంతృప్తిని మనం ఆనందిస్తాము; అయిననూ, కొన్ని అవసరతల నిమిత్తం మనం సంతృప్తిని పొందే నిరీక్షణను భవిష్యత్తులో కలిగియున్నాం. మనం ఈ నిరీక్షణను బట్టి సంతోషకర ప్రజలమైయున్నాం.

యేసుక్రీస్తు తన ప్రసంగ ఆరంభమందు సంతోషకరమైన వ్యక్తినిగూర్చివివరించిన దృక్పథం ఒకటి ఉంది. మనం యేసు ప్రసంగ నిర్మాణంలోనికి వెళ్లుచుండగా ఆ దృక్పథాన్ని మన యెదుట ఉంచుకోవాలి. మన చిరునామా భూమి మీద ఉన్నప్పటికిని, దేవుని రాజ్యమందు మనం యేసుకు శిష్యులమైయున్నాం. మనం "ఆత్మ విషయమై దీనులమైయున్నాము." ఇతరుల పరిస్థితులను బట్టి మనం దుఃఖిస్తాము; అయిననూ, మనం నిరాశ చెందలేదు (2 కొరింథీ. 4:7-12). నీతి కొరకు ఆకలిదప్పులు అనే సూత్రం ఆధారంగా ప్రజలకు సహాయం చేయాలని మనం ప్రయత్నిస్తున్నాం. అందరికీ న్యాయం జరగాలని మనం కోరుతున్నాం. మన కార్యానికి (mission) గెలుపుతో నిమిత్తం లేదు గనుక మనం నిరాశలో లేము. ఇది దానికంతటికదే నెరవేర్చి మన జీవితాలకు సంతృప్తిని ఇవ్వగలిగిన కార్యము.

"పతనమైన మానవుని" దృక్పథాన్ని (concept) మనం అంగీకరించాము, "అందరి యెడల కరుణ చూపవలెనని, దేవుడు అందరిని అవిధేయతా స్థితిలో మూసివేసి బంధించియున్నాడు." రోమా 11:32. మన పట్ల దేవుడు చూపిస్తున్న కరుణను బట్టి, మనం ఇతరుల పట్ల కరుణతో నడుచుకోవాలి. ఎందుకంటే మనం కరుణ చూపిస్తే కరుణను పొందుతాము, బహుశా అది ఇప్పుడు కాకపోవచ్చు, కాని తీర్పు దినమున ఖచ్చితంగా మనం కరుణ పొందుతాము (యాకోబు 2:12,13). తీర్పులేని శుద్ధ హృదయ స్వభావం, భూమి మీద నున్న మనుష్యులందరి ఆత్మల యొక్క మూలమును మనం చూడగలిగేలా చేస్తుంది. మనుష్యులందరి ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చాయి మరియు యేసు లాగా అభివృద్ధి చెందటానికి వారి సామర్థ్యత (potential) నందు వారు ఆయన పోలికలో ఉన్నారు (హెబ్రీ. 9:12; యాకోబు 3:9). ప్రజలకు తీర్పు తీర్చేవారుగా క్రైస్తవులు తమ్మును తాము చూసుకోరు; కాబట్టి, మనం ప్రజలలో దేవుని పోలికను చూడగలుగుతున్నాం. సహజంగా, మన పిలుపును బట్టి మనం సమాధాన పరచువారము (రోమా 8:29).

ప్రజలందరూ నమ్మకత్వం గల క్రైస్తవులను ప్రేమించకుండా, కనీసం అభినందించ కుండా ఎలా ఉండగలుగుతున్నారు? కొంతమంది ప్రజలు రెండిటిని చేయరు అని యేసు హెచ్చరించాడు. ప్రజలు క్రైస్తవులుగా ఉండేలా బోధించింది ఆయనే గనుక, ఆయన సిలువ వేయబడ్డాడు. యేసుక్రీస్తు, చూపబడిన క్రొత్త నిబంధన యొక్క జీవ నియమమైయున్నాడు (యోహాను 1:3). ఆయన దేవుని నీతిని సాధకము చేసాడు. క్రైస్తవులలో ఉన్న యేసు యొక్క అభివృద్ధిని బట్టి వారు హింసించ బడుతున్నారు (గలతీ. 4:19; 1 పేతురు 4:1-4). ఈ హింస అనేది దేవుని కుమారులుగా మనం అభివృద్ధి చెందటంలో ఒక సాధకమైయున్నది (హెబ్రీ. 12:5-13). క్రైస్తవులు సంతోషంగా ఉన్నారు ఎందుకంటే యేసు సంతోషంగా ఉండియున్నాడు. మనం ఆయన సారూప్యము గలవారమవుతాం.

**మత్తయి 5:11,12:** మనం యేసుక్రీస్తుతో కూడ ఉన్నాం గనుక క్రైస్తవులమైన మనల్ని కొంతమంది అభినందించరు. సామాజిక అంగీకరణ కొరకు మన అవసరతలను తీర్చుకునే నిమిత్తం ఈ వ్యక్తులు మనకు సహకరించకపోవచ్చు. నీతి కొరకైన మన ఆకలిదప్పుల వలన నిందలు మన పైన మోపబడవచ్చు. ఇది ఒక యౌవన క్రైస్తవుడు ఎదుర్కొబోయే అనేక మేఘాలలో మొట్టమొదటిగా ఎదుర్కొనే ఒక "తుఫాను మేఘం" వంటిది.

ప్రజల యొక్క వ్యతిరేక ప్రతిస్పందన అనేది క్రైస్తవుని విశ్వాసానికి పరీక్షయై యున్నది (1 పేతురు 3:15-17). మన స్వాభావిక అక్కరల సంతృప్తిని పొందటానికి, మనం ప్రవర్తించే విధానమే మన విశ్వాసానికి తగిన క్రైస్తవ విధేయతయై వుంది. మనం నిరీక్షణలో విశ్వాసాన్ని కలిగియున్నాం. మన యొక్క కొన్ని స్వాభావిక అవసరతల కొరకైన సంతృప్తి తప్పకుండా నిరీక్షణ

మీద ఆధారపడియుండాలి (రోమా 8:24,25). క్రైస్తవుని పునరుత్థానం చెందిన శరీరం మనకు నిత్య సమాధానాన్ని ఇస్తుంది ఎందుకంటే అది భద్రత కొరకైన మన అవసరతను తీరుస్తుంది.

క్రైస్తవులమైన మనం పరలోకంలో మన కోసం బహుమానాలు వేచియున్నాయని నిరీక్షిస్తున్నాము (1 పేతురు 1:3-6). దేవునితో గల సాంఘిక అంగీకరణ కొరకై ఉన్న మన అవసరతలను ఈ బహుమానాలు తీరుస్తాయి; కాబట్టి సాధించబడే దాని కొరకైన మన స్వాభావిక అవసరతలను కూడా అవి తీరుస్తాయి. దేవునితో గల సాంఘిక అంగీకరణను మరియు దేవుని కుమారులుగా పిలువబడే స్థాయిని సాధించటం అనేవి మహిమ కొరకైన మన అవసరతను తీరుస్తాయి. నీతిమంతులుగా తీర్చబడుటను బట్టి క్రైస్తవులు ఇప్పుడు ఈ సంబంధాన్ని ఆనందిస్తున్నారు. మనం దేవుని రాజ్యంలో వారసులవ్వటం మరియు అందులో జీవం పొందటం అనేవి నమ్మకమైన క్రైస్తవుని గొప్ప అవసరతయైన "మహిమ"ను నిత్యత్వంలో సంతృప్తిపరుస్తాయి.

**మత్తయి 5:13-15:** ఈ సంతోషకరమైన ప్రజలే లోకానికి ఉప్పు మరియు వెలుగునై యున్నారు. మనం ఉప్పుగా మరియు వెలుగుగాను ఎలా ఉన్నాం?

అయితే ఎనిమిది వైఖరులలోను మరియు అవి వృద్ధి చెందు ప్రవర్తనలోను జవాబు కనబడుతుంది. యేసు మన వెలుగైయున్నాడు ఎందుకంటే ఆయన ఈ వైఖరులను కలిగియున్నాడు. ఆయన ప్రవర్తన తండ్రిని ఘనపరిచింది. క్రైస్తవులు వివేకం గలవారు; కాబట్టి మనం వెలుగును, రుచిని లోకానికి ఇవ్వగలం (1 థెస్స. 5:5). ఈ రీతిగా మన జీవితం దేవుడ్ని ఘనపరుస్తుంది (రోమా 12:1,2). ఆదివారం ఉదయాన జరిగే ఆరాధన కంటే మరింత ఎక్కువ క్రైస్తవుల నుండి కోరబడుతుంది.

**మత్తయి 5:17-20:** "లోపల కలిగియున్న స్వభావం బయట"కు చూపించే విధానంతో కూడిన సూచనకు యేసు శ్రోతలు అలవాటు చేయబడ్డారు. మోషే ధర్మశాస్త్రము సరియైన ప్రవర్తనను కోరింది. యేసు యొక్క బోధలు హృదయం మరియు మనస్సుతో ప్రారంభమై ప్రవర్తన దగ్గరకు వచ్చినందు వల్ల యేసు, ధర్మశాస్త్రాన్ని అభినందించటం లేదని యూదులు తలంచి ఉండవచ్చు. ఐదవ అధ్యాయం మిగిలిన భాగం ధర్మశాస్త్రపు విధులను ఏ విధంగా నెరవేర్చాలో యేసు వారికి మరియు మనకు బోధించాడు. క్రైస్తవులు మోషే ధర్మశాస్త్రపు విధులను నెరవేరుస్తూ కొనసాగుతున్నారు. అది మన నీతియై వుంది. మన మంచి అలవాట్లతో పరిసయ్యుల నీతిని మనం తప్పక అధిగమించాలని యేసు చెప్పాడు.

20వ వచనంలో యేసు పరిసయ్యులను సంబోధించాడు. పరిసయ్యులు స్వనీతిపరులుగా, స్వార్థపరులుగా మరియు మతనాయకులుగా యూదా ప్రజల మీద అధికారాన్ని పొందారు (గలతీ. 4:17,18). వారి యొక్క "స్వనీతి ముసుగు"ను తొలగించటానికి యేసు పట్టుదలతో శ్రమపడ్డాడు (మత్తయి 15:7-14). యేసు ఈ ప్రజలతో ఎదుర్కొన్న అనేక సందర్భాలను నాలుగు సువార్తల గ్రంథకర్తలు పాఠకుల ప్రయోజనార్థం ఎన్నుకొని వ్రాసారు. ఆ ప్రజల చెడు వైఖరులను మరియు చెడు ప్రవర్తనను గూర్చి యేసు తరచుగా తన బోధలో ఉదాహరణగా ఉపయోగించాడు. ఇది ఆయన శ్రోతలు దేవుని రాజ్యమును గూర్చి బహుగా అర్థం చేసుకోవడానికి సహాయం చేసింది.

**మత్తయి 5:21-48. "లోపల కలిగియున్న స్వభావం బయటకు" (inside-out) అనే సూత్రాన్ని యేసు బోధించాడు. మోషే ధర్మశాస్త్రపు విధులను ఎలా నెరవేర్చాలో తెలియజేసే కొన్ని ఉదాహరణలు ఇవ్వబడ్డాయి :**

- ఎ. 5:21-26. "నరహత్య చేయవద్దు." నీ సహోదరుని ప్రేమించుము.
- బి. 5:27-32. "వ్యభిచారము చేయవద్దు." స్త్రీని మోహపు చూపుతో చూడవద్దు మరియు నీ భార్యను పరిత్యజింపవద్దు.
- సి. 5:33-37. "అప్రమాణము చేయకుము." సత్యము కలిగియుండుము, అప్పుడు ప్రమాణములు చేయటం అవసరం రాదు.
- డి. 5:43-48. "నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను." ఇది మొదటిదియు మరియు గొప్ప ఆజ్ఞయైయున్నది. రెండవది ఇలా ఉంది: "నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెను." ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవి. మత్తయి 22:37-40.

"మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి." అనే దానిని యేసు చేర్చాడు. మత్తయి 5:44.

పైన చెప్పబడింది క్రైస్తవులు ధర్మశాస్త్రపు విధులను నెరవేర్చే మార్గమై వుంది. అది ఆత్మీయ అభివృద్ధి ప్రక్రియ. పాత నిబంధన సంబంధమైన ధర్మశాస్త్ర అవసరతను ఇది భర్తీ చేస్తుంది (1 తిమోతి 1:8-11).

**మత్తయి 6:1-4.** క్రైస్తవులు ఇస్తారు. అవసరతలో ఉన్నవారు సహాయాన్ని పొందు తున్నారు. దేవుడు స్తుతింపబడుచున్నాడు. క్రైస్తవులు బహుమానాన్ని పొందినవారు. సహాయం పొందుకున్నవారు ఇచ్చినవారి కోసం ప్రార్థన చేయడం అనేది వెంటనే వచ్చే ఒక బహుమానమై వుంది. ఆత్మీయ అభివృద్ధి మరొక బహుమానం (2 కొరింథీ. 9:10-15). ఉపకార బుద్ధిగల హృదయం కలిగి ఇవ్వబడిన బహుమానాలు స్వార్థపూరిత మహిమ కోసం ఇవ్వబడినవి కావని జీవ నియమము చెప్పుచున్నది.

**మత్తయి 6:5-15.** "మీరు ప్రార్థన చేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు." మన "నీతి కార్యాల" కొరకైన మన తలంపులను గూర్చి యేసు శ్రద్ధ కలిగియున్నాడు.

**మత్తయి 6:16-18.** ఉపవాసం: "రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫల మిచ్చును."

వేషధారణతో కూడిన ఏ విధమైన ఆరాధన విషయమైనా సరే యేసు తీవ్రంగా పరిగణించాడు. ఇది విశ్వాసం లేకుండా ఒకడు చేసే కార్యమై వుంది. మన పాఠాలలో దీనిని గూర్చి చర్చించాల్సిన అవసరత ఉంది.

**మత్తయి 6:19-34. పటిష్టత** (integration) **అనేది వ్యక్తిత్వం యొక్క పరిస్థితి.** పటిష్టపరచబడిన వ్యక్తి యొక్క ఉద్రేక వైఖరులు సంతోషంగా (harmonious) ఉంటాయి. ఇది వారు గురిని చేరటానికి కలిగియున్న లక్ష్యాలను సాధించేలా వారి ప్రయత్నాలను సఫలపరుస్తుంది. వారు కార్యం చేయటానికి మనస్సు, హృదయం మరియు ప్రవర్తన అనేవి తమ చిత్తానికి/ఇష్టానికి సహాయం చేస్తాయి. మనలో దేవుడు ఉంచిన అవసరతలను తీర్చుకొనుటకై మనం చేసే చర్యలలో ఇది కష్టమైనది. ఒక వ్యక్తి గనుక పటిష్టవంతమైన వ్యక్తిత్వాన్ని కలిగియుంటే అతడు లేక ఆమె విజయం గలవారుగా ఉంటారు. విశ్వాసం అనే ఉద్రేకం మరియు ప్రేమ అనే ఉద్రేకం వృద్ధి అవుతాయి. ఇలా కాకుండా మరొక విధంగా అయితే, వారు మోసం కలిగియుంటే -సంతృప్తి దొరకదు, తద్వారా భయం, కోపం అనేవి ప్రతిఫలంగా వచ్చే ఉద్రేకాలై యున్నవి. ఈ ఉద్రేకాలే మన వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి. ప్రజలు వాస్తవికతను ఎలా చూస్తారో దానిని గూర్చిన "మంచి దృష్టి" యొక్క విలువను యేసు బోధించాడు. కొంతమంది దీనిని ఒకని "ప్రపంచ దృక్పథం" అని పిలుస్తారు.

ఒకని దృక్పథం గనుక కేవలం "భూమి మరియు ఇక్కడి సమయం" మాత్రమే అయితే భౌతికమైన వాతావరణానికి సంబంధించి వారి ఉద్రేకాలను వృద్ధి చేసుకుంటారు. వారికి, యౌవ్వనం చాలా గొప్పదిగాను, మధ్య వయస్సు ఒక పోరాటంగాను మరియు వృద్ధాప్యం చాలా కష్టంగాను ఉంటుంది. వారు విచ్ఛిన్నత (disintegration) ను కలిగియుండటాన్ని బట్టి ఆందోళనతో వచ్చు నష్టాలే ఫలితాలై వుంటాయి. అయిననూ, ఒక వ్యక్తి తన భౌతిక పరిస్థితులకు దేవుని రాజ్యాన్ని చేర్చుకున్నట్లయితే తన అవసరతల సంతృప్తి కొరకు ఓ పెద్ద ఆత్మీయ విశ్వాన్ని తెరిచినట్లే. భౌతిక లోకం మరియు ఒకని భౌతిక శరీరం కేవలం "ఇప్పటి విషయం"గా మారతాయి. "మంచి దృష్టి" అంటే "విశ్వాస నేత్రం." సమయానికి మించిన సుసాధ్యములకు "విశ్వాసద్వారం" తెరుస్తుంది. మరణం దాని గొప్ప శక్తిని పోగొట్టుకుంది (హెబ్రీ. 2:14,15). ఇది భూమ్యాకాశాల సృష్టికి కారణభూతుడైన వానికి ధైర్యంగా సేవచేయటానికి ఒక వ్యక్తిని విడిపిస్తుంది.

**మత్తయి 7:1-5:** యేసు ఆజ్ఞ, "తీర్పు తీర్చకుడి" అనేది "న్యాయమైన తీర్పు తీర్చుడి" అను ఆయన ఆజ్ఞతో సరితూగబడవలెను. యోహాను 7:24. మరొక వ్యక్తికి తీర్పు తీర్చుటను బట్టి తిరిగి మనపైకి తీర్పు ప్రభావం వస్తుంది (రోమా 2:1-4). మనం ఇతరులకు ఎందుకు తీర్పు తీరుస్తాం అనే దానిని గూర్చి మనం గనుక ఆసక్తి కలిగియుంటే, వాస్తవానికి మన పాపాలను మనమే బయలుపరుస్తున్నాం. న్యూనతాభావాలు సందిగ్ధావస్థలో పడతాయి.

**మత్తయి 7:6:** సాంఘిక స్వీకరణను పొందటం కోసం మీ ప్రమాణములను తగ్గించుకోవద్దు. యౌవనులు వారి స్థానంలో సాతాను ఆశపెట్టే వాటి గురించి జాగ్రత్త కలిగి సిద్ధపడాల్సిన అవసరత ఉంది.

**మత్తయి 7:7-12:** ఒకరిపై ఒకరు ఆధారపడే మన సంబంధంలోనికి మనం పరిపక్వత చెందుతుండగా క్రైస్తవులైన మనం జయించే అలవాటు (win/win habit) లోనికి దేవుడ్ని కలుపుకుంటాం. క్రైస్తవులు జయించేవారుగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు. ఆయన చేసిన సహాయాన్ని బట్టి దేవునికి మహిమను చెల్లించాలని మనం ఆశిస్తాం. వెనక్కి వెళ్ళడమనేది ఎన్నడూ ఒక ఎన్నిక (option) కాదు; కాబట్టి, మన భవిష్యత్తును గూర్చి మనం అడిగెదము, వెదకెదము మరియు తట్టెదము. ఇది ప్రజలను అభివృద్ధి పరచగల మార్గదర్శియై వుంది.

**మత్తయి 7:13-23.** సాధకము చేయబడే విశ్వాసం చేత వచ్చు జీవితమే క్రైస్తవ జీవితం. యూదులు వారి జీవితంలో యేసు బోధలను ప్రయత్నించినట్లయితే ఆయన దేవుని యొద్ద నుండి వచ్చెనని వారు తెలుసుకుంటారని ఆయన సవాలు చేసాడు (యోహాను 7:17). జీవితాన్ని గూర్చిన ఆయన బోధలయందు మనం విశ్వాస ముంచుటను బట్టి క్రైస్తవులమైన మనం ఆయన సవాలును అంగీకరిస్తున్నాం. మన "స్వభావం" కొరకైన మన గురి పరిశుద్ధాత్మ ఫలమై వుంది (గలతీ. 5:22-26). దేవుని ప్రకృతి నియమము యొక్క సన్నని మరియు తిన్నని మార్గం ద్వారా శాస్త్రవేత్తలు చంద్రుడిపై కాలు మోపారు. దేవుని క్రొత్తనిబంధనలో ఉన్న జీవ నియమముల యొక్క సన్నని మరియు తిన్నని మార్గం వలన క్రైస్తవులు లోకానికి ఉప్పుగా మరియు వెలుగుగా మారతారు. మతం వెలుపల మరియు మతం లోపల చాలామంది అబద్ధ బోధకులు ఉన్నారు; అయినా, ఒక వ్యక్తి జీవితం యొక్క సత్యమైన ఫలితాన్ని గ్రహించేటప్పుడు, ఈ అబద్ధికులు తీసివేయబడతారు.

**మత్తయి 7:24-27.** జీవితపు పెను సవాళ్లు రాక మునుపే ఆరోగ్యకరమైన వ్యక్తిత్వాన్ని వృద్ధి చేసుకోవటం మరియు బలమైన గుణాలను నిర్మించుకోవటాన్ని గూర్చిన ఈ ఉపమానం మనల్ని యేసు యొక్క ప్రసంగ ప్రారంభానికి వెనక్కి తీసుకెళుతుంది.

ఒకని మతంలో, లేదా మతం కానప్పటికిని, ప్రజలు బహుశ నిశ్శబ్దంగా అడిగే ప్రశ్న, "నేనెలా సంతోషంగా ఉండగలను?" దురదృష్టశావత్తూ, కొంతమంది అడగడం మానేస్తారు. ఈ దశలో ప్రజల యొక్క అలవాట్లు నాశనానికి నడిపించే విశాలమైన దారిలో ప్రయాణం చేసేలా ప్రేరేపిస్తాయి. వారు యేసు యొక్క మాటలు విని వారి అలవాట్లను మార్చుకోవాలి:

> *"కాబట్టి యీ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును."* *మత్తయి 7:24.*

కొండ మీద యేసు చేసిన ప్రసంగం యొక్క వివరణాత్మకమైన అభ్యాసాలను దేవుడు దీవించును గాక! ఈ అభ్యాసంలో ఐదు భాగాలుంటాయి.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఒక పత్రికకు సంక్షిప్త వర్ణన (outline) తయారు చేయడానికి మరియు గ్రంథకర్త యొక్క "ఆలోచనా సరళి"ని అనుసరించడానికి భేదం ఏమిటి?

2. అక్కడున్న శ్రోతల కొరకు యేసు కొండ మీద చేసిన ప్రసంగం ఏ ఉద్దేశాన్ని కలిగియుంది?

3. దేవుని రాజ్యాన్ని గూర్చి సరియైన దృష్టిని కలిగియుండటం ఒక బైబిలు విద్యార్థికి ఎందుకని చాలా ప్రాముఖ్యం?

4. ఒకటో శతాబ్ద సంఘం యేసు ప్రసంగాన్ని ఏ రూపంలో పొందెను?

5. ఒక వ్యక్తి ఎదుర్కొను పరిస్థితి, తన సంతోషాన్ని నిశ్చయించకపోవటం అనేది నిజమయితే మరి తన సంతోషాన్ని నిశ్చయించేది ఏమిటి?

6. ఒక వ్యక్తి ఎదుర్కొను ప్రేరణ మరియు ఉద్రేకాల మధ్య ఉన్న సంబంధం ఏమిటి?

7. ఒక వ్యక్తి యొక్క ఉద్రేకాలు మరియు తన ప్రవర్తన మధ్య ఉన్న సంబంధం ఏమిటి?

8. ప్రజలు శ్రమలను ఎదుర్కొనేటప్పుడు వారు పొందవలసినది ఏమిటి?

9. ఒక క్రైస్తవుడు తన విశ్వాసానికి విధేయత చూపించుట ద్వారా వ్యక్తిత్వ అభివృద్ధిలో వచ్చే ఫలితం ఏమిటి?

10. కొండ మీద యేసు ప్రసంగం చేస్తున్న సమయంలో పరిసయ్యుల బలహీనతలను సహితం ఆయన తన బోధలో ఎలా ఉపయోగించాడు?